www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 20 డిసెంబర్ 2025 5 తూర్పుగోదావరి




ఉద్యోగుల పిజిఆర్ఎస్‌కు ఎనిమిది అర్జీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఎంప్లాయీస్ గ్రీవెన్స్ డేకు ఎనిమిది అర్జీలు అందాయి. డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తున్నామనానరు. ఉద్యోగులు తమ సమస్యలు, వినతులను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. స్వీకరించిన అర్జీలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్‌డి.అలీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా ఖజానా అధికారి ఎన్‌వి.సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, డివిజనల్ పిఆర్‌ఒ ఎం.లక్ష్మణా చార్యులు, కో-ఆర్డినేషన్ సూపరింటెండెంట్ కుమార్, సిఎస్‌డి టి.సురేష్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి

- ఉద్యోగాల కల్పనకు అకడమిక్స్‌తో ఇండస్ట్రీల అనుసంధానం
- నైపుణ్యం పోర్టల్ రూపకల్పన
- విద్యార్థులతో ముఖాముఖిలో మంత్రి నారా లోకేష్



'హలో లోకేష్'కు హాజరైన విద్యార్థులు ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాజమహేంద్రవరంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఆర్ట్స్ కళాశాల, రాజానగరంలోని నన్నయ యూనివర్సిటీల్లో నూతనంగా నిర్మించిన పలు భవనాలకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. స్కూల్ ఆఫ్ కామర్స్ బ్లాకును నన్నయ తిరుమలరావుతో కలిసి ప్రారంభించారు. ఈ బ్లాక్ నిర్మాణానికి తిరుమలరావు రూ.42 లక్షల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఆయన్ని అభినందించారు. చెరుకూరి ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో హలో లోకేష్ పేరుతో నిర్వహించిన ముఖాముఖిలో విద్యార్థులతో మాట్లాడారు. ఇంగ్లీష్ లెక్చరర్ ఎస్.శ్రీనివాస్ దీనికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. డిగ్రీతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను పెంచుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతుందని హరివర్ష అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. అకడమిక్స్‌తో ఇండస్ట్రీని అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రభుత్వం క్లస్టర్ బేస్ట్ విధానంలో ముందుకు వెళ్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 క్లస్టర్లను గుర్తించామన్నారు. స్త్రీలకు ఎదురవుతున్న అవమానాలపై శ్రీదేవి అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. తన తల్లిని అవమానిస్తే ఎంత ఇబ్బందిపడ్డానో కళ్లారా చూశానన్నారు. విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించేలా ప్రతి శనివారం నైతిక విలువలపై క్లాస్ ఏర్పాటు చేస్తామన్నారు. జనవరిలో జాబ్‌క్యాలెండర్‌ను ప్రకటిస్తామని కిషోర్ అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. యువత రాజకీయాల్లో రావాలని అంటున్నారు. మీరు నాకు మెంటర్ గా వ్యవహరిస్తారా అని కిరణ్ అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. యువత రాజకీయాల్లో రావాలని నేను కోరుకుంటున్నాను. సమాజంలో మనం ఆశించే మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తర్వాత మెంటర్‌గా ఉంటా. నీ ఫోన్ నెంబర్ ఇవ్వు అంటూ చమత్కరించారు. హయర్ ఎడ్యుకేషన్‌పై విజన్ ఏంటి అని కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. మన పాఠాలు ఇండస్ట్రీ కనెక్టెడ్‌గా ఉండాలన్నారు. పరిశోధనలపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంఎల్‌సి సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జెసి వై.మేఘస్వరూప్, నన్నయ్య యూనివర్సిటీ విసి ఎస్.ప్రసన్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్

ప్రతి హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది

ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి నారా లోకేష్ అన్నారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయ పార్టీలకు కార్యకర్తలు ఉంటారని, టిడిపి మాత్రం కుటుంబ సభ్యులు ఉంటారన్నారు. కార్యకర్తలను చూస్తే కుటుంబ సభ్యులను చూసినట్లుగా ఉంటుందన్నారు. టిడిపి కార్యకర్తలు, నేతలపై గత ప్రభుత్వంలో చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చెప్పామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 150 రోజుల్లో డిఎస్‌సి పూర్తి చేసి 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల మందిని కానిస్టేబుళ్లుగా నియమించామని తెలిపారు. సీనియర్లను, జూనియర్లను సమానంగా గౌరవిస్తామన్నారు. బాగా పనిచేసిన వారిని నామినేటెడ్, పార్టీ పదవులతో పైకి తీసుకెళ్తామన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు టిడిపి ఉంటుందన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. పార్టీ నేతలు అలక వీడాలని, సమస్యలు ఏమైనా ఉంటే ఐక్యంగా పరిష్కరించుకోవాలన్నారు. టిడిపి కంచుకోట అంటే మంగళగిరి, రాజమండ్రి అనే విధంగా చరిత్ర తిరగరాయాలన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబును జైల్లో అక్రమంగా బంధిస్తే ఆదిరెడ్డి కుటుంబం తమకు అండగా నిలిచిందన్నారు. దీన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామన్నారు. ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి వాసును తన కుటుంబ సభ్యునిలా భావిస్తానన్నారు. కూటమి పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తారని, అలాంటి కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి సూచించారు. వచ్చే 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, జోనల్ కోఆర్డినేటర్ సుజయ్‌కృష్ణరంగారావు, నియోజకవర్గ పరిశీలకులు బి.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న సిపిఎం నాయకులు, సభ్యులు

ఉపాధిని యథావిధిగా కొనసాగించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో విబిజి రామ్‌జీ బిల్లు తీసుకొచ్చిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం శ్యామల సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. సిపిఎం ఆందోళన అధికార పార్టీ నేతల్లోనూ చర్చనీయాంశమైంది. ఆందోళన జరుగుతున్న సమయంలోనే అధికార పార్టీ నేతల బైక్ ర్యాలీ కార్యక్రమం శ్యామల సెంటర్ మీదుగా మున్సిపల్ స్టేడియం రోడ్డు వైపునకు వెళ్లింది. మంత్రి లోకేష్ రాక నేపథ్యంలో అర్బన్ టిడిపి నేతలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదృచ్ఛికంగా ఈ రెండు కార్యక్రమాలకు శ్యామల సెంటర్ వేదికైంది. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలనే ఆకాంక్ష అధికార పార్టీ కార్యకర్తల్లోనూ వెల్లడైంది. ఈ ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా యావద్భారతాన్ని ధారపోసిన జాతిపిత మహాత్మ గాంధీ అని అన్నారు. స్వాంతంత్ర్యానంతరం ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన నాథూరాం గాడ్సే ఆయన్ని హత్య చేశారని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో పాలకులు ఆర్‌ఎస్‌ఎస్ వారసులేననన్నారు. వామ పక్ష పార్టీల పోరాట ఫలితంగా ఏర్పడిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది మంది గ్రామీణ ప్రజలకు ఉపాధిని కల్పించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. మోడీ ప్రభుత్వం మహాత్ముని పేరును మాత్రమే కాకుండా గ్రామీణుల ఉపాధిని రద్దు చేసిందన్నారు. భూస్వాములు, పెట్టుబడి దారులకు అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. కూలీల పనిదినాలు 126 రోజులకు పెంచినట్లు చెబుతున్నప్పటికీ సంవత్సరంలో 60 రోజుల పనులపై నిషేధం విధిస్తున్నారన్నారు. ఈ పథకానికి అయ్యే ఖర్చులో 90 శాతం కేంద్రం భరిస్తే 10శాతం రాష్ట్రాలు భరించేవన్నారు. తాజా నిర్ణయంతో 40 శాతం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం చట్టాన్ని తూట్లు పొడవడమేనన్నారు. ఇటువంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను దేశ ప్రజలంతా ముక్త కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఇటువంటి పాలకుల విధానాలపై పోరాటానికి సిద్ధమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, టి.తులసి, జిల్లా కమిటీ సభ్యులు కర్రి రామకృష్ణ, ఎన్ఎస్.మూర్తి, రామ చంద్రరావు, రాజు, బేబిరాణి, నాయకులు పడాల రామకృష్ణ, పి.మురళి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



డిఐజి నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్‌పి

కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఎబిసిడి అవార్డు

ప్రజాశక్తి - కొవ్వూరు

రాష్ట్రంలో నేర పరిశోధన, నేరస్తులను సకాలంలో పట్టుకోవడంలో కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకుంది. 2025 సెకండ్ క్వార్టర్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచింది. మార్చిలో పెండ్యాల ప్రభాకర్‌రావు హత్య కేసు శోధన, నేరస్తులను సకాలంలో అరెస్ట్ చేయడం వంటి అంశాల్లో పట్టణ సిఐ పి.విశ్వం చక్కటి ప్రతిభ కనబర్చారు. నేర పరిశోధన నిందితులను సకాలంలో అరెస్ట్ చేయడంతో సిఐను డిఐజీ హరీష్‌కుమార్‌గుప్తా అభినందించారు. ఈ అవార్డును జిల్లా తరపున ఎస్‌పి డి.నరసింహ కిషోర్ స్వీకరించారు. రాష్ట్రస్థాయిలో కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానం సాధించడం పట్ల సిఐ విశ్వాన్ని అభినందించారు. రూరల్ సిఐ కె.విజయ్‌బాబు, ఎస్‌ఐలు కె.శ్రీహరిరావు, పి.రవీంద్రబాబు, కె.జగన్మోహన్‌రావు, ఎస్.అయ్యప్పరెడ్డి, ఎఎస్‌ఐ ఎస్ఎన్.శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఈ నేర పరిశోధనలో పనిచేశారు. వీరేందర్నీ ఎస్‌పి అభినందించారు.

ఉపాధ్యాయుని కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి - గోపాలపురం



శ్రీనివాసరావు కుటుంబానికి చెక్కును అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఇటీవల మృతి చెందిన యుటిఎఫ్ సభ్యుడు కొయ్య శ్రీనివాసరావు కుటుంబానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం నుంచి రూ.3లక్షల చెక్కులను యుటిఎఫ్ నాయకులు శుక్రవారం అందించారు. మండలంలోని వేలచింతల గూడెం గ్రామానికి చెందిన కొయ్య శ్రీనివాసరావుకు ఇటీవలే గుండె మార్పిడి చికిత్స జరిగింది. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. శ్రీనివాసరావు మృతి బాధాకరమని యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా డైరెక్టర్ కె.ప్రకాష్, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాస్‌మూర్తి, గోపాలపురం, దేవరపల్లి యుటిఎఫ్ నాయకులు అన్నారు. శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ శ్రీనివాసరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందారన్నారు. ఆప్యాయంగా పలకరించే గొప్ప ఉపాధ్యాయుడుని కోల్పోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కృష్ణ ప్రసాద్, సిహెచ్.భాస్కరరావు, శివనాగరాజు, కె.శ్యాంసుందర్, ఎ.జానుబాబు, జి.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని కృషి

ప్రజాశక్తి - గోపాలపురం

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యుటిఎఫ్ నూతన అధ్యక్షులు ఎలిపే వెంకటేష్ తెలిపారు. శుక్రవారం మండల కార్యవర్గం ఎన్నిక జెబి స్కూల్‌లో జరిగింది. యుటిఎఫ్ జిల్లా నాయకులు కె.ప్రకాష్, పి.శ్రీనివాస్‌మూర్తి హాజరయ్యారు. మండల గౌరవ అధ్యక్షులుగా ఎ.జాన్‌బాబు, అధ్యక్షులుగా ఎలిపే వెంకటేష్, సహాధ్యక్షులుగా ఎస్‌కె.ఇదాయాతుల్లా, ప్రధాన కార్యదర్శిగా ఎం.నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలిగా కె.ఝాన్సీరాణి, కోశాధికారిగా సిహెచ్.సూర్యచంద్రం, మరికొంత మందిని కార్యదర్శులుగా, జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నుకున్నారు. 70 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్ మృతి

ప్రజాశక్తి - చాగల్లు



ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర కమిటీ సభ్యులు, కలవలపల్లి సచివాలయం సంక్షేమ, విద్యా సహాయకుడు డొంక విజయ్ శుక్రవారం అకాలంగా మృతి చెందారు. ఆయన అకాల మరణం పట్ల సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. విజయ్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. గతంలో ఆయన నిడదవోలులో పనిచేశారు.

యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని బల్లిపాడులో 21న జరిగే యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. బల్లిపాడులోని కాకర్ల కళ్యాణ మండపంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మండల అధ్యక్షుడు బి.శంకర్ మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయుల సెలవుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.రవి, టి.క్రాంతికుమార్, టి.వెంకటరమణ బి.విజయబాబు, సిహెచ్.శ్రీనివాస్, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

డిసిఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెరవలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి దుర్గేష్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం శనివారం ఉదయం 9.20 గంటలకు మంగళగిరి క్యాంప్ కార్యాలయం నుంచి పవన్‌కళ్యాణ్ రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 10 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి ఉదయం 10.10 గంటలకు హెలికాప్టర్ ద్వారా నిడదవోలు నియోజకవర్గం పెరవలికి వస్తారన్నారు. 10.55 గంటలకు అమరజీవి జలధార శంకుస్థాపనకు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం 1 గంటకు తిరుగుపయనమవుతారన్నారు. ఈ ఏర్పాట్లను బూరుగుపల్లి శేషారావు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్ స్థళాన్ని పరిశీలించారు. ఆయన వెంట కూటమి నాయకులు, అధికారులు ఉన్నారు.

భవనాలకు మంత్రి లోకేష్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో రూ. 33.80 కోట్లతో నిర్మించిన భవనాలను మంత్రి నారా లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. తొలుత ఆదికవి నన్నయ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ భవనం, ఎగ్జామినేషన్స్ భవనం, స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులతో సెల్ఫీలు దిగారు. విసి ఎస్.ప్రసన్నశ్రీ, ఎంఎల్‌ఎలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, రిజిస్ట్రార్ కెవి.స్వామి, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జెసి మేఘస్వరూప్, ఆర్‌డిఒ కృష్ణనాయక్ పాల్గొన్నారు.

వేలచింతలగూడెంలో స్వమిత్వ గ్రామసభ


ప్రజాశక్తి- గోపాలపురం

మండలంలోని వేలచింతలగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద స్వమిత్వ ప్రత్యేక గ్రామసభను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి వై.అలేఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జికె.మంగతాయారు, సర్పంచ్ గొల్ల దండియ్య పాల్గొని మాట్లాడారు. స్వమిత్వ సర్వే గ్రామీణ, పల్లె ప్రాంతాల్లోని గృహ యజమానులకు వారి ఆస్తిపై స్పష్టమైన హక్కులను అందిస్తుందన్నారు. టెక్నాలజీతో భూమిని మ్యాప్ చేసి ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తుందన్నారు. దీని ద్వారా ఆర్థిక ప్రయోజనాలు మెరుగైన ఆస్తి హక్కులు, ఆర్థిక వ్యవస్థలో సాధికారత లభిస్తుందన్నారు. ఆస్తి వివాదాలను తగ్గిస్తుందని పారదర్శకతను పెంచుతుందని అన్నారు. వేలచింతలగూడెం, ఈ పంచాయతీ పరిధిలోని పెద్దాపురం గ్రామాలలో 2165 స్థలాలకు సంబంధించి పిపిఎంలు వచ్చాయని తెలిపారు. ఈ స్థలాలకు సంబంధించి ప్రోపర్టీ పార్సిల్ మ్యాప్‌లను సంబంధిత లబ్ధిదారులకు అందించామన్నారు. ఏమైనా అభ్యంతరాలుంటే 21 రోజుల్లో తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు యిల్లూరి రాంబాబు, పరిమి జగదీష్, కొర్లపాటి అన్నవరం, గన్నిన రామారావు, తదితరులు పాల్గొన్నారు.



పోపర్టీ పార్సిల్ మ్యాపులను అందిస్తున్న ఎంపిడిఒ, సర్పంచ్ తదితరులు

కార్టూ'నిజం'



పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కడియం

దేశవ్యాప్తంగా ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని కడియం మండల వైద్యాధికారులు ఎన్.జెస్సీసుప్రియ, ఎం.మణిజ్యోత్స్న తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు వయస్సుగల పిల్లలకు రెండు చుక్కలు పోలియో మందు వేస్తారన్నారు. మండలంల ఐదేళ్లలోపు పిల్లలు 6,542 మందిని గుర్తించామన్నారు. వీరి కోసం 35 బూత్‌లను, ఒక మొబైల్ టీం, మరో ట్రాన్సిస్ట్ టీమ్ కడియం బస్ స్టాండ్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వారు కోరారు.

చాగల్లు : పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి చేశామని వైద్యాధికారులు తనూజ మనోజ్ తెలిపారు. మండలంలోని ఐదేళ్లలోపు 2,904 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. 14 బూత్‌లు, ఒక మొబైల్ టీం, మరో ట్రాన్సిస్ట్ టీమ్ చాగల్లు బస్టాండ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు సిబ్బంది నియమించామని తెలిపారు. వైద్య సిబ్బందితో పాటు ఎఎన్ఎంలు, ఆశాలు, వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

సీతానగరం : పల్స్ పోలియోను విజయవంతం చేయాలని సీతానగరం సిహెచ్‌సి వైద్యాధికారి ఎవికె.చైతన్య పిలుపునిచ్చారు. మండలంలో ఐదేళ్లలోపు 5,863 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం 37 పోలియో బూత్‌లను సిద్ధం చేశామన్నారు. సీతానగరం బస్టాండులో ప్రత్యేక బూత్ ఏర్పాటు చేశామని, వలస కార్మికులు, ఇటుక బట్టీల వద్ద ఉండే పిల్లల కోసం ఒక మొబైల్ టీం నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. మొత్తం 162 మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం రూరల్ మండలంలో పల్స్ పోలియోగు అన్ని ఏర్పాట్లూ చేశామని అధికారులు తెలిపారు. ఇప్పటికే దీనిపై ప్రచారాలు నిర్వహించామన్నారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు, స్వచ్ఛంద సంస్థలు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. పల్‌పోలియో విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు.

ఎంఎల్‌ఎ ఫ్లెక్సీ లేదంటూ ఆందోళన

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ్య విద్యాలయంలో ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ ఫ్లెక్సీని ఎందుకు ఏర్పాటు చేయలేదందూ జనసైనికులు ఆందోళనకు దిగారు. దీన్ని అడిగేందుకు వెళ్లిన 2జనసేన పార్టీ నాసేవా నా వంతు' నియోజకవర్గం కో- ఆర్డినేటర్, ఎంఎల్‌ఎ సతీమణి బత్తుల వెంకటలక్ష్మిని విసి వ్యక్తిగత సహాయకుడు ప్రతాప్‌రెడ్డి తోసేశారంటూ విశ్వవిద్యాలయం గౌతమి బ్లాక్ ఆవరణలో ఆందోళన చేశారు. తీవ్ర ఉద్రిక్తత ఏర్పడడంతో ఎంఎల్‌ఎ జోక్యం చేసుకోవడంతో వివాదం సర్దుమణిగింది. విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కాలేజీ గౌతమి బ్లాక్ నూతన భవనాలు ప్రారంభోత్సవాని మంత్రి నారా లోకేష్ శుక్రవారం వచ్చారు. ఈ సందర్భంగా పలువురి నాయకులు ఫెక్సీలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎంఎల్‌ఎ బత్తుల ఫ్లెక్సీలు లేకపోవడంపై విసిని ప్రశ్నించేందుకు ఎంఎల్‌ఎ సతీమణి వెళ్లింది. విసి వ్యక్తిగత సహాయకుడు ప్రతాప్ రెడ్డి చేతులు అడ్డుపెట్టాడు. దీనిపై వెంకటలక్ష్మితో ఉన్న పార్టీ నాయకులు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకటలక్ష్మిని తోశేశారంటూ గౌతమి బ్లాక్ బయట విసి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, జనసేన నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంఎల్‌ఎ బత్తుల కల్పించుకుని వారిని సముదాయించారు. దీంతో వారు సద్దుమణిగారు. ఈ ఆందోళనలో కానవరం వ్యవసాయ సొసైటీ అధ్యక్షుడు నాతిపాం దొరబాబు, శ్రీకష్ణపట్నం సర్పంచ్ కిమిడి శ్రీరామ్, మండల కో- ఆర్డినేటర్ వేంగిశెట్టి రాజు, అడపా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అభ్యుదయ గేయాల పోటీలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 110వ వర్ధంతి, ఎల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి సందర్భంగా శుక్రవారం చైతన్య స్కూల్ వద్ద విద్యార్థులకు అభ్యుదయ గేయాల పోటీలను నిర్వహించారు. మండలంలోని 17 ఉన్నత పాఠశాలల్లో దశలవారీగా నిర్వహించారు ఈ పోటీల్లో 550 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నిర్వాహకులు మాట్లాడారు. చిన్నారులకు మహనీయుల జీవిత చరిత్రలు, వారి సేవలు, విశిష్టతలను వివరించారు. భవిష్యత్తును ఎలా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలో అవగాహన కల్పించారు. పాల్గొన్న విద్యార్థులందరికీ బాలోత్సవం కమిటీ తరపున సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు ఉండవల్లి కృష్ణారావు, ఆచంట సుభాష్‌చంద్రబోస్, జడ్డు అనిల్, నలమాటి లలిత, శంకరం మాస్టారు, చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ వినూత్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గుమ్మళ్లదొడ్డి గ్రామంలో రూ.6 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు ఎంపిపి సుంకర శ్రీవల్లి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.6 లక్షలు కేటాయించామని ఎంపిపి తెలిపారు. ఈ పనులకు ఎంపిటిసి కోటి సత్యవతి, స్థానిక నాయకులు సమ్మెటి నాని, కోట సూరిబాబు, బూలా అబ్బులు, శరకణం మురళీలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుంకర వీరబాబు, ఎస్.రాంబాబు, బూలా అబ్బులు, రామభద్రం, ఈది అశోక్,, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇద్దరి ప్రాణాలు బలిగొన్న అతి వేగం
మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మితిమీరిన వేగం యువకుల ప్రాణాలను బలిగొంది. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాలివి. యానాం నుంచి కాకినాడ వైపు ముగ్గురు యువకులు బైకుపై వేగంగా వెళుతూ ముందు ఉన్న వాహనాన్ని ఓవర్టేక్ చేసి, కాకినాడ నుంచి బైకుపై వస్తున్న యువకుని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో యానాంలో నివాసముంటున్న ఐ.పోలవరం మండలం పాత ఇంజరం గ్రామానికి చెందిన కొంద్రు వినయ్ కుమార్(23) అక్కడికక్కడే మరణించాడు. ధవళేశ్వరం వేమగిరి వాడపేటకు చెందిన కందు సతీష్ (23)ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించాడు. ధవళేశ్వరానికి చెందిన కొమర లక్ష్మీ నిలేఖర్, కాకినాడకు చెందిన సూరాడ అనిల్ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మూడు ఇసుక లారీల సీజ్

ప్రజాశక్తి - సీతానగరం

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను జిల్లా సాండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్ఐ కె.ఆంజనేయులు ఈ వివరాలను వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఇసుక ర్యాంపు నుంచి మూడు ఇసుకలారీలు బయలుదేరాయి. టాస్క్ ఫోర్స్ అధికారులు బొబ్బిల్లంక వద్ద వాటిని అడ్డుకున్నారు. ఈ లారీల్లో సుమారు 60 టన్నుల కంటే ఎక్కువ ఇసుక ఉన్నట్లు గుర్తించారు. నిబంధనల మేరకు వాటిని స్వాధీనం చేసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లారీ సామర్థ్యాన్ని బట్టి నిర్దేశించిన పరిమితిలోనే లోడు వేసుకోవాలన్నారు. అధిక లోడు వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉంటుందన్నారు.

చోరీ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

ప్రజాశక్తి-గండేపల్లి

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ కేసుల్లో ముద్దాయిలకు కోర్టు 15 నెలల జైలు శిక్ష విధించినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ శివనాగు తెలిపారు. మండలంలో బొర్రంపాలెం, గండేపల్లి, మురారి గ్రామాల్లో వ్యవసాయ భూముల్లోని ట్రాన్స్‌ఫార్మర్స్ పగలగొట్టి కాపర్ వైర్ చోరీ చేసిన కేసుల్లో విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురిని అరెస్టు చేశారని తెలిపారు. వీరికి ఒక్కొక్క కేసులో పెద్దాపురం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎల్.దేవి రత్నకుమారి 15 నెలల చొప్పున జైల శిక్ష విధించినట్టు తెలిపారు.

గుర్రపుడెక్క తొలగిస్తూ కార్మికుడు గల్లంతు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భీమేశ్వర ఆలయం ఆర్చి గేటు సమీపంలోని గోదావరి కాలువలో గుర్రపు డెక్క తొలగిస్తూ శుక్రవారం సామర్లకోట యానాదుల కాలనీకి చేందిన చేవూరి లోవరాజు గల్లంతయ్యాడు. అతడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్ళ గాలింపు చర్యలు చేపట్టారు. గోదావరి కాలువలో జలాల ప్రవాహం ఉధృతిగా ఉండగా ఇరిగేషన్ అధికారులు గుర్రపు డెక్క తొలగింపు చర్యలు చేపట్టారు. కార్మికులకు భద్రతా ఏర్పాట్లు చేపట్టకుండా గుర్రపు డెక్క తొలగింపు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధం

ప్రజాశక్తి - అల్లవరం

ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధమైన సంఘటన కొమరగిరిపట్నం స్టేట్ బ్యాంక్ పక్కన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బెండమూర్లంక గ్రామం మోటమర్రి వెంకట మల్లి కార్జున సుబ్బారావు ఎలక్ట్రికల్ స్కూటీ మీద వెళుతున్నాడు. ఈ సమయంలో వాహనంలని బ్యాటరీ నుంచి పొగలు రావటంతో అతనను బండిని ఆపి చూశాడు. స్కూటీ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయ.ఇ దీంతో ఎలక్ట్రిక్ స్కూటీ మొత్తం పూర్తిగా కాలిపోయింది. ఎలక్ట్రికల్ స్కూటీను ఏడాది క్రితం కొనుగోలు చేశానని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యకర్తల శ్రేయస్సే లక్ష్యం

ప్రజాశక్తి - రాజోలు

పార్టీ కార్యకర్తల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. కేడర్ విత్ లీడర్ కార్యక్రమంలో భాగంగా తాటిపాకలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు అభివ ద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భూపతిరాజు సాయిబాబారాజు, పరిశీలకుడు చిటికెన రామ్మోహనరావు, పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, అడబాల సాయిబాబా పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఉపాధి హామీ పేరు మార్పుపై నిరసన

ప్రజాశక్తి - అంబాజీపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అంబాజీపేటలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. సమావేశంలో మాచవరపు శివన్నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెల్లి వెంకటరమణ, మూలపర్తి మోహనరావు, మహమ్మద్ ఇస్మాయల్, అదుర్తి నారాయణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం పట్టణంలోని కూరగాయల మార్కెట్

కొండెక్కిన కూరగాయల ధరలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత నెలలో కార్తీకమాసం పేరుతో కూరగాయల ధరలు వ్యాపారులు అమాంతరం పెంచారు. కార్తీక మాసం వెళ్ళిపోయినప్పటికీ ధరలు ఏమాత్రం తగ్గించకపోవడంతో సామాన్యులు కూరగాయలు కొనేందుకు భయపడుతున్నారు. విపరీతంగా పెరుగుతున్న కూరగాయల ధరలు అదుపు చేసేందుకు ఏర్పాటు చేసిన రైతుబజార్లలోను నాసిరకం కూరగాయలు అమ్మడంతో అవి వెలవెలబోతున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల ధరలన్నీ సెంచరీలు దాటుతున్నాయి. చిక్కుడుకాయలు కిలో రూ.120 పలుకుతుండగా బీరకాయలు కిలో రూ.100, నల్ల వంకాయలు, రూ.100, తెల్ల వంకాయలు రూ.80 పలుకుతున్నాయి. వీటితోపాటు మునక్కాడ ఒక్కొక్కటి రూ.20 నుంచి రూ.30 ధర పలకడంతో సామాన్యులు కూరగాయలు కొనాలంటే అవస్థలు తప్పడం లేదు.మొన్నటి వరకు ఐదు రూపాయలు పలికిన కోడిగుడ్లు ఒక్కొక్కటి రూ.7 నుంచి రూ. 8 ధర పలుకుతోంది. రోజురోజుకీ పెరుగుతున్న ధరలతో సామాన్యులు ఏం తినేటట్టు లేదు ఏం కొనేటట్టు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ధరలు అదుపు కోసం ఏర్పాటుచేసిన రైతు బజార్లలో నాసిరకం కూరగాయలు అమ్మడంతో పాటు, బోర్డుపై ఉన్న ధరలకు అమ్ముతున్న ధరలకు పొంతన ఉండటం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బోర్డు పైన రూ.45 పలుకుతున్న ధరలు అమ్మేటప్పుడు రూ.50 నుంచి రూ.55 వరకు విక్రయించడంతో రైతు బజార్లలో కూరగాయలు కొనేవారు సంఖ్య తగ్గుతోంది. దీంతో ప్రజలంతా ప్రయివేటు బజార్లకే కొనుగోళ్లకు వెళుతున్నారు. ఒక్క ఉల్లిపాయలు తప్ప మిగిలి కూరగాయలన్నీ ధరలు అధికంగా ఉన్నాయి. పచ్చిమిర్చి ధర కూడా ఇటీవల అమాంతం పెరిగింది. రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలను అదుపు చేయాలని, రైతు బజార్లలో నాణ్యమైన కూరగాయలు అమ్మేందుకు చర్యలు చేపట్టాలని, బోర్డుపై నిర్ణయించిన ధరలకు అమ్మకాల కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సామాన్యులు కోరుతున్నారు.

20,21 తేదీల్లో గ్రామీణ విలేకరులకు శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

గ్రామీణ విలేకరులకు శిక్షణా తరగతులను ఈ నెల 20,21 నిర్వహిస్తున్నామని ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోనీ వివిఎం ఇంజినీరింగ్ కళాశాలలోగల ఎపిజె అబ్దుల్ కలాం సెమినార్ హాల్‌లో పునశ్చరణ తరగతులు నిర్వ హిస్తున్నామనీ ఆయన వివరించారు. జిల్లా గ్రామీణ విలేకరులకు రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేకరులకు తరగతులు నిర్వహిస్తారని వివరించారు. ప్రారంభ సమావేశాలలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ముఖ్య అతితిగా పాల్గొంటారని తెలిపారు.

మీడియా అకాడమీ చైర్మన్‌కు అధికారుల స్వాగతం

రామచంద్రపురంలో ఈనెల 20, 21 తేదీలలో గ్రామీణ విలేకరులకు నిర్వహించనున్న పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్న సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌కుశుక్రవారం రాత్రి స్థానిక గెస్ట్ హౌస్ వద్ద ఆర్‌డిఒ దేవర కొండ అఖిల స్వాగతం పలికారు. అదేవిధంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్.శ్రీనివాస్ చైర్మన్ సురేష్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

అక్రమ అరెస్టులకు పిడిఎస్‌యు ఖండన

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా విద్యారంగ సమస్యలను ప్రస్తావించేందుకు ప్రయత్నించిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయాడాన్ని నాయకులు బి.సిద్దు ఖండించారు. ఆయన శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో విద్యార్థి సంఘాలను కలుపుకున్న నారా లోకేష్ ఇప్పుడు విద్యార్థి సంఘాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ఆయన ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి సంబంధించిన రూ.6400 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రయివేటీకరించడం పేద విద్యార్థులను మోసం చేయడమేనని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలనీ యూనివర్సిటీల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల్లోనే విఫలమైందన్నారు. రాజమండ్రిలో అరెస్ట్ చేసిన పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కిరణ్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె. భాను ప్రసాద్, రాజమండ్రి సిటీ సెక్రటరీ దేవేష్ బాబు తదితర నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపిటిసి సభ్యుడు సతీష్

తూతూ మంత్రంగా రెవెన్యూ గ్రామసభలు
ఎంపిటిసి సభ్యుడు సతీష్ ఆగ్రహం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కాపవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభ తూతూ మంత్రంగా జరగడంపై గ్రామ ఎంపిటిసి సభ్యులు రెడ్నాం సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రీ సర్వే పేరుతో రెవెన్యూ శాఖ జరుగుతున్న జరుపుతున్న గ్రామసభలు కాపవరం, తాడిపల్లి గ్రామాల్లో నిర్వహించినప్పటికీ రెవెన్యూ శాఖ పై అధికారులు ఎవరూ రాకుండా తూతూ మంత్రంగా నిర్వహించడం బాధాకరమనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు . 16 నెలల క్రితం జరిగిన రీసర్వేలో కాపవరం గ్రామసభలో ఇచ్చిన 3 ఫిర్యాదులు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి ఇళ్ల స్థలాలు కావని, ఎండోమెంట్ భూమి కాదని మండల సర్వేయర్ రిపోర్ట్ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటికీ పై అధికారులు వాటిని 22 ఎ నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. సమస్యలు పరిష్కారం కాని గ్రామసభలు ఎందుకని నిర్వహిస్తున్నారని నిర్వాహకులను సతీష్ ప్రశ్నించారు.



విద్యార్థి పవన్‌ను అభినందిస్తున్న డిఇఒ నాగేశ్వరరావు

శ్రీ వాగ్దేవి స్కూల్ విద్యార్థికి డిఇఒ అభినందన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

స్టాంపుల సేకరణకు సంబంధించిన నిర్వహించిన స్కాలర్‌షిప్ పరీక్షలో శ్రీవాగ్దేవి స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో డిఇఒ పి.నాగేశ్వరరావు విద్యార్థి నిమ్మకాయల సుకృత్ పవన్‌ను అభినందించారు. 2025-26 సంవత్సరానికి దీన్ దయాళ్ స్పర్శ్ యోజన (స్టాంపులను అభిరుచిగా ప్రోత్సహించడానికి స్కాలర్‌షిప్) అనేది ఇండియా పోస్ట్ పథకంలో భాగంగా 6-9 తరగతి విద్యార్థుల స్టాంపుల సేకరణ పట్ల మక్కువ ఉన్నవారికి ఏడాదికి రూ.6 వేలు స్కాలర్ షిప్‌ను అందిస్తోంది. దీనికి సంబంధించిన పరీక్షను అమలాపురం డివిజను వారు ఆగష్టు నెలలో నిర్వహించారు.ఈ పరీక్షలో శ్రీవాగ్దేవి పాఠశాల 7వ తరగతి విద్యార్థి సుకృత్ పవన్ రాష్ట్రస్థాయికి ఎంపికయి ప్రాజెక్టును సబ్ మిట్ చేశాడు. ఈ విద్యార్థి కేంద్ర ప్రభుత్వ పోస్టల్ వారి స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యాడు. విద్యార్థిని, పాఠశాల యాజమాన్యాన్ని డిఇఒ అభినందించారు వరుసగా రెండేళ్లు తమ పాఠశాల విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ పొందడం సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పరసా భరత్, హెచ్‌ఎం పిచ్చిక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-కడియం

జగన్ పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా గిరజాల బాబు మిత్రమండలి ఆధ్వర్యంలో మండలంలోని జేగురుపాడు గ్రామ పంచాయతీ పరిధి పాముల మెట్ట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు కుర్చీలు అందజేశారు.శ స్రకవారం జరిగినఈ కార్యక్రమంలో సర్పంచ్ వై.స్టాలిన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్లలకు నోటుబుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, చంద్రగిరి శంకర్, బుడ్డిగ లచ్చయ్య, సర్కార్ భాష, పున్నమి రాజు వీర్రాజు, దాసరి నాగేంద్ర, మహిపాల్ వాసు, చెక్కకాశి, దొడ్డా బుజ్జి,బిల్లకుర్తి ముత్యాలరావు, కోసూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు సైన్స్ బుక్స్ అందజేత

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం ప్రభుత్వ పాఠశాలల సైన్స్ ఫెయిర్‌లో గ్రీన్ ఎనర్జీ విభాగంలో మండల స్థాయి విజేతలుగా నిలిచి జిల్లాస్థాయికి ఎంపికైన చైతన్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు బి.ధనలక్ష్మి, టి.ఝాన్సీలను ఎంఇఒ వై.నాగేశ్వరరావు అభినందించారు. శుక్రవారం పాఠశాల సందర్శనకు విచ్చేసిన ఆయన విద్యార్థినులకు సైన్స్ పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మధిర వెంకటకృష్ణకామేశ్వరి, ఉపాధ్యాయులు గండి స్వామిప్రసాద్, పెరవలి యేసుబాబు, లంక కాశీఅన్నపూర్ణ, శీలం మీన, వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి పంచాయతీ పరిధిలో రూ.1.35 కోట్లతో 3.10 కిలోమీటర్ల మేర నిర్మించే పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. దేవరపల్లి పంచాయతీ పరిధిలోని అచ్చయ్యపాలెం, కొత్తగూడెం, చంద్రబాబునాయుడు కాలనీ, బిసి ఏరియా సచివాలయం పరిసరాలు, చైతన్య స్కూల్ రోడ్, స్మశానం సమీపంలోని అవుట్‌లెట్ నిర్మాణాలతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లను వేయనున్నారు. నిధులు మంజూరు చేసిన గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజుకు టిడిపి గ్రామ అధ్యక్షులు నందిగం శ్రీధర్, జనసేన గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, సొసైటీ చైర్మన్ రామారావు, ఎఎంసి డైరెక్టర్ కుక్కల నాగేంద్ర, జనసేన నాయకులు కవల సీత, కొండపల్లి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఐఎస్‌టిఎస్‌లో సినీతారల సందడి

ప్రజాశక్తి-రాజానగరం

ఈ నెల 25న విడుదల కానున్న ప్రస్విత ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మున్నా దర్శకత్వంలో రూపొందిన 'బ్యాడ్ గర్ల్' చిత్రం బృందం రాజానగరం సమీపంలో ఐఎస్‌టిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సందడి చేసింది. హీరోలు రోషన్ సూర్య, హీరోయిన్స్ పాయల్, రోషిని, ప్రొడ్యూసర్ రాంబాబు కళాశాలకు వచ్చారు. విద్యార్థులతో సెల్ఫీలు తీసుకున్నారు. డైరెక్టర్ మున్నా మాట్లాడుతూ నలుగురు అమ్మాయిలు పెళ్లికి ముందు పెళ్లికి తర్వాత జరిగే పరిణామాలను చిత్రంగా తీశామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తుందని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి 12 వినతి పత్రాలను స్వీకరించారు. పింఛన్లు ఇప్పించాలని, రెవిన్యూ సమస్యలు, వీధి దీపాలు, కరెంటు స్తంబాలు వేయాలని, రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. ఈ సమస్యలను ఆయా శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎంఎల్ఎ వారికి హామీ ఇచ్చారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎ.రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, టిడిపి మండల అధ్యక్షుడు బేతిన నారాయణ, సూర్యదేవర రంజిత్, ఒరిగేటి కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

పలివెలలో ఎంఎల్ఎ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

ప్రజాశక్తి - కొత్తపేట

సమస్య పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలివెల చుట్టుపక్కల నుంచి ప్రజలు తరలివచ్చి ఎంఎల్ఎకు వినతులు అందజేశారు. వాటిని పరిశీలించిన ఆయన పలు సమస్యలను సత్వరమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆయన సూచించారు. పలివెలకు సంబంధించి జూనియర్ లైన్‌మెన్‌ను నియమించాలని గ్రామస్తులు ఎంఎల్ఎను కోరారు. ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పలు రహదారులు, డ్రెయినేజీలు నిర్మాణం చేయాలని పలువురు అర్జీలు సమర్పించారు.. కాలువల్లో సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలను కలిపివేస్తూ ఉండటంతో స్నానాలకు ఇబ్బందిగా ఉంటుందని పలువురు ఎంఎల్ఎ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలను ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 385 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలగుమ్మిలో బాధితునికి ఆర్థిక సహాయం అందజేస్తున్న రమణారావు

బాధితునికి రూ.25 వేల సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బాధిత కుటుంబానికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. పాలగుమ్మి గ్రామపరిధిలో ఖమ్మంపాడుకు చెందిన కాట్రు చిన్న రాంబాబు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతన బ్రెయిన్‌కు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. బాధితుడు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న రమణారావు పాలగుమ్మిలోని చిన్న రాంబాబు స్వగృహం వద్దకు వెళ్లారు. రాంబాబు వైద్యం నిమిత్తం ఆయన భార్య దుర్గా ప్రమీలకు రూ.25 వేల సాయాన్ని రమణారావు అందజేశారు. ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేవరకు నెలకు రూ.10 వేల చొప్పున అందిస్తానని రమణారావు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. సాయం అందించిన రమణారావుకు రాంబాబు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసభ్యులు కాట్రు వసంత కుమార్ వైస్ ప్రెసిడెంట్,కాట్రు తాతాజీ,కాట్రు మధు, కొరుపోతు బాబులు, బండి సతీష్, కాట్రు కోటేశ్వరరావు, వైసిపి నాయకులు, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, సరెళ్ళ రామకృష్ణ, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పందిరి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్, ఉపేందర్ రెడ్డి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో ఆకతాయిల ఆగడాలకు చెక్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

డ్రోన్ కెమెరాతో ఆక తాయిల ఆగడాలకు అరి కట్టేందుకు చర్యలు చేపట్టామని ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలా సాగర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని శుక్రవారం స్థానిక హైస్కూల్ సెంటర్‌లో, ప్రధాన కూడళ్ళలో డ్రోన్ కెమెరాలను ఎగరవేసి ఆకతాయిల కదలికలను పోలీసులు గుర్తించారు. విద్యార్థినులు, మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.



డ్రోన్‌తో ఆకతాయిలను గుర్తిస్తున్న పోలీసులు



ప్రారంభిస్తున్న కలెక్టర్, గంగలకుర్రు అగ్రహారం సర్పంచ్, సొసైటీ చైర్మన్

చెత్త సేకరణ కోసం ఎలక్ట్రికల్ ఆటోలు

ప్రజాశక్తి - అమలాపురం

ఎపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు గ్రామపంచాయ తీలను తడి పొడి చెత్త సేక రణ కొరకు 8 ఎలక్ట్రికల్ ఆటోలను మంజూరు చేసిందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడిం చారు. శుక్రవారం ఈ ఆటోలను స్థాని కలెక్టరేట్ నందు ఆయా గ్రామ పంచాయతీల కార్య దర్శులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్క ఆటో సుమారుగా రూ.3.30 లక్షల అంచనా వ్యయంతో కొనుగోలు చేసి పంచాయతీలకు చెత్త సేకరణ నిమిత్తం సరఫరా చేశారన్నారు. అయినవిల్లి మండలం శానిపల్లి లంక, అమలాపురం మండలం భట్నవిల్లి, ముమ్మిడివరం మండలం అన్నంపల్లి మల్కిపురం మండలం మల్కిపురం, రామచం ద్రపురం మండలం ఉండూరు, మండపేట మండలం వై సీతానగరం, ఆత్రేయపురం మండలం పేరవరం, అంబాజీపేట మండలం జి.అగ్రహారం పంచాయతీలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

గంగలకుర్రు అగ్రహారానికి ఎలక్ట్రికల్ ఆటో అందజేత

అంబాజీపేట: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి ప్రభుత్వం గంగలకుర్రు అగ్రహారం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణకు మంజూరు చేసిన ఎలక్ట్రికల్ ఆటోను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు శుక్రవారం జెండా ఊపి అందజేశారు. ఎలక్ట్రికల్ ఆటోతో ఖర్చు ఆదా చేసి తడి, పొడి చెత్త సేకరించి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సర్పంచ్‌కి సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో స్వచ్ఛత గ్రామంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగలకుర్రు అగ్రహారం సొసైటీ చైర్మన్ అల్లాడ సూర్య నారాయణ(రవి), పంచాయతీ కార్యదర్శి మౌనిక, డిపిఒ శాంతాలక్ష్మి, డిఎల్‌పిఒ బొజ్జిరాజు తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ

ప్రజాశక్తి అమలాపురం

గోదావరి పుష్కరాలు-2027ను నిర్వహణకు సమగ్ర ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ అన్నారు. శుక్రవా రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అమరావతి నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాలు కార్యాచరణ ప్రణాళి కలు రూపకల్పన ముంద స్తుగా పుష్కర ఘాట్ల విస్తరణ తదితర అంశాలపై కలెక్టర్లతో మాట్లాడారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మహేష్‌కమార్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 26 నుంచి జూలై 7వ తేదీ వరకు నిర్వహించే పుష్కరాలకు సు మారు రెండు కోట్ల మంది యాత్రికులు హాజరయ్యే అవ కాశం ఉందన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆయన శుక్రవారం తెలిపారు.